Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్దతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 21 పేజీలు (Pages) : 8 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 17 - 7 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## కేంద్ర కేబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ :** ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం – 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది. దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. అందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ ధన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు. పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడంతోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది. అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ముగిసిన ముఖ్యమంత్రులు సమావేశం



**న్యూఢిల్లీ :** కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో ముగిసింది. జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల ప్రాజెక్టులు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతం లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా చెప్పారు. అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లి వెళ్లే గోదావరి మిగులు జలాలను వినియోగించుకోవడమే లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదు.

## రాజనాలను తలదన్నేలా జగన్ నటన.. నక్కా ఆనంద బాబు సెటైర్

**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద బాబు. ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా.. కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు.

**వైసీపీ డ్రామా కంపెనీ..**

అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టు కుంటే మంచిదంటూ కామెంట్స్ చేశారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు పెట్టిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీసులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపుకున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనేయులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు.

**వారంతా సైకో బ్యాచే..**

లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీడీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరేవాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్లు జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరికైనా తెలుసా అని నిలదీశారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితక బాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు.




**అదే జగన్ అజెండా..**

కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలినవాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.

## నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధంలో గెలవలేము

**న్యూఢిల్లీ :** భారతదేశం తన రక్షణ సామర్థ్యాలను తక్షణం ఆధునీకరించాల్సిన అవసరం ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. రేపటి టెక్నాలజీని ఉపయోగించి ఈరోజు యుద్ధం చేయాల్సి ఉంటుందని, నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధం చేసి గెలవలేమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన యూఏవీ, కౌంటర్–అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (సి–యూఏఎస్) స్వదేశీకరణ వర్క్‌షాప్‌లో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ, ఇవాల్టి అధునాతన యుద్ధంలో అత్యాధునిక సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని చెప్పారు. నిన్నటి ఆయుధాలతో ఇవాళ యుద్ధంలో గెలవలేమన్నారు. మన వ్యూహాత్మక మిషన్లకు కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు. దిగుమతి చేసుకున్న టెక్నాలజీపై ఆధారపడితే మన సంసిద్ధత దెబ్బతింటుదన్నారు. ఇందువల్ల స్వదేశీ సాంకేతికతను త్వరితగతిన అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంటుదని చెప్పారు. మేలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను




ప్రస్తావిస్తూ, సరిహద్దుల వెంబడి నిరాయుధ డ్రోన్లు, మందుగుండు సామగ్రిని పాకిస్థాన్ మోహరించిందని, దాదాపు అన్నింటినీ సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని అనిల్ చౌహాన్ చెప్పారు. యూఏవీల వల్ల భారత సైన్యానికి కానీ, పౌరుల మౌలిక సదుపాయాలకు కానీ ఎలాంటి నష్టం జరగలేదని వివరించారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకు బిగ్ షాక్!




**కోవూరు, (రాజధాని వార్తలు):** టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ధర్మాసనం ఊహించని షాక్ ఇచ్చింది. ఆయనపై బిఎన్‌ఎస్‌లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి అని స్పష్టం చేసింది.

**ఏడు ఏళ్ల లోపు శిక్ష..!**

పిటిషనర్‌పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్ని ఏడు ఏళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లు అని నల్లపురెడ్డి తరపు న్యాయవాది మనోహర్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సెక్షన్లు కూడా ఆయనకు వర్తించవు అని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి తొలిరోజు ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి మళ్ళీ రెండవ రోజు కూడా పునరుద్ఘాటించారు అని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం.. పోలీసులు పెట్టిన సెక్షన్లు అన్ని ఏడేళ్లలోపు శిక్ష పడేవి కావడంతో ప్రసన్న కుమార్ రెడ్డిను బిఎన్‌ఎస్‌లోని 35(3) ప్రకారం పిలిచి విచారించాలని ఆదేశాలు ఇచ్చింది.

## రప్పా రప్పా అంటూ జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్

**పాయకరావుపేట, (రాజధాని వార్తలు):** పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈరోజు హోంమంత్రి వంగల పూడి అనిత పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పాయకరావుపేటలో చేనేత సహకార సంఘాన్ని పరిశీలించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. జమదాని చీర్లకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పాయకరావుపేట పట్టణంలో జమాదాని చీరలు నేయడం శుభపరిణామని.. చేనత కార్మికులకు చేయూతను ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను సంభం దించిన మంత్రి దృష్టికి తీసుకొని వెళతామన్నారు.

**జగన్ రెడ్డిది నీచ చరిత్ర...!**

వైసీపీ అధినేత, మాజీ జగన్‌పై అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టాయని..కానీ జగన్‌కు



ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. ప్రసన్నకుమార్ రెడ్డి.. జగన్ దగ్గరే నేర్చుకున్నారని చురకలు అంటించారు. రక్తం పంచు కుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తున్నా రని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామాడికాయ తొక్కించారని చురకలు అంటించారు. జగన్ చేస్తున్న కార్యక్ర మాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై

## నిమిషప్రియను క్షమించం.. బ్లడ్‌మనీ కాదు.. న్యాయమే కావాలి!

**ఇంటర్నెట్ డెస్క్:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. 'ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం' అని స్పష్టం చేశారు. భారతీయ మీడియా దోషిగా నిరూపితమైన నిమిషను బాధితురాలిగా చిత్రీకరి స్తోందని మండిపడ్డారు. యెమెన్ ప్రభుత్వం నిమిష ప్రియ మరణ శిక్షను తాత్కాలికంగా వాయిదా వేయడంపై మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్టలేరని.. మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది.

యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరోపక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కోట్ల) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# కోవూరు తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

## - బాధితులు గ్రీవెన్స్‌లో ఇచ్చిన వినతులను పరిష్కరించండి






**కోవూరు, (రాజధాని వార్తలు):** ప్రజలు కొరకు ప్రభుత్వం ప్రజా వేదిక ఏర్పాటు చెయ్యడం జరిగింది అని దీని ద్వారా వచ్చిన అర్జీలను విచారణ జరిపి బాధితులకు త్వరిత గతిన న్యాయం చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోవూరు తహసీల్దార్ సుబ్బయ్యకు సూచించారు. మంగళవారం ఆయన కోవూరు తహసీల్దార్ కార్యాలయమును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికీ చేపట్టి, విధులు నిర్వహణలు, సిబ్బంది పని తీరు, ఆయా రికార్డులను పరిశీలించారు. అర్జీలను పెండిగులో పెట్టవద్దని దీనిపై దృష్టి సారించాలని హెచ్చరించారు, ఆయన వెంట అధికారులు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# పందుల బెడద నుంచి గిరిజన కాలనీ వాసులను కాపాడండి : బొబ్బేపల్లి



**మనుబోలు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం జంగాలపల్లి గిరిజన కాలనీవాసులు కొంతకాలంగా పందులు బెడద వలన ఇబ్బందులు పడుతున్నారనేటువంటి విషయాన్ని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఈ పందుల విషయంపై స్థానిక మండల ఎంపిడిఓ మరియు సిఐ దృష్టికి తీసుకువెళ్లడంతో నేడు గిరిజన కాలనీకి రావడం స్థానిక గిరిజనులతో మాట్లాడి ఆ పందులు పెంపకాన్ని నిర్వహిస్తున్నటువంటి మూడు కుటుంబాల వాళ్ళని పిలిపించి మాట్లాడి మళ్ళీ ఇటువంటి ఇబ్బందులు రాకుండా పందులు ఇళ్లల్లోకి రాకుండా చూడాలని చెప్పి వాళ్లకి తెలియజేయడం జరిగింది ఇది మళ్ళీ పునావతమైతే దీనిపైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పి కూడా చెప్పడం జరిగింది. ఈ విషయంపై గిరిజన కాలనీవాసులు కుటమి ప్రభుత్వంలో త్వరితగతిన స్పందించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్ చల్లా చెంచయ్య రామిరెడ్డి, మణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్య విలువ తెలిసిన విద్యాశాఖ మంత్రి లోకేష్

## - టీడీపి సీనియర్ మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి




**నెల్లూరు, (రాజధాని వార్తలు) :** విద్యా విలువ తెలిసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని టిడిపి సీనియర్ నాయకురాలు మల్లి లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక యజ్ఞంలా చేపట్టిన సంస్కరణాలు మంచి ఫలితం వస్తున్నాయని నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ విద్యాలయాలు విద్యార్థుల సమగ్రవికాసానికి దోహద పడేలా తీర్చిదిద్దారు. రుచి శుభ్రత పోషక విలువ ఉన్న మధ్యాహ్నం బడిలో భోజనం చేస్తున్న విద్యార్థులు, కార్పొరేట్ విద్య సంస్థల తలదాన్నేల ఉన్న యూనిఫామ్ బూట్లు బెల్ట్ బ్యాగ్ పుస్తకాలతో ప్రభుత్వ పాఠశాలలా విద్యార్థులలో ఆత్మ విశ్వాసంతో పోటీ పడుతున్నారు అని తెలిపారు. విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యానికి ఆట పాటల, ఎన్సిసి పాఠశాలలో అందుబాటులోకి తెచ్చారు.

# మృతి చెందిన గిరిజన యువకుడు కుటుంబానికి రూ. 25 లక్షలు ప్రభుత్వం ప్రకటించాలి

## - జిల్లా గిరిజ నసంఘాల నాయకులు డిమాండ్



**వెంకటగిరి, మనుబోలు, (రాజధాని వార్తలు):** గిరిజన యువకుడు మృతి కుటుంబానికి 25 లక్షలు ప్రభుత్వం ప్రకటించాలి జిల్లా గిరిజనసంఘాల నాయకులు డిమాండ్ ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదంలో ఆ యువకుడు చికోలు మునిచంద్ర మృతి చెందాడు ఆ కుటుం బంలో విషాద అలుముకున్నాయి. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం పరిస్థితి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు అన్నమయ్య జిల్లా ఆదివారం రాత్రి రోడ్డు ప్రమా దంలో అక్కడికక్కడే గిరిజనులు 9 మంది మృతి చెందారు. వెంకటగిరి మండలం వల్లివేడు గిరిజన కాలనీ చెందిన చికోలు ముని చంద్ర (21) యువకుడు తన కుటుంబ బ్రతుకుతెరువు కోసం మామిడి కోతకి కూలికి వెళ్లాడు. వెంకటగిరి ఆర్ అండ్ భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ యానాదుల సంఘం అధ్యక్షుడు చెంచు మల్లికార్జున ఆధ్వర్యంలో అధ్యక్షుడు చెంచు మల్లికార్జున మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది గిరిజనులు మృతులు కుటుంబాల్లో విషాదం నెలకొల్పిం ది. కూటమి ప్రభుత్వం, అధికారులు మృతులు చెందిన కుటుం బాలు బాధితులు కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. రిజన యువకుడు ముని చంద్ర మృతుడు (21) తల్లి మాట్లాడుతూ తన కొడుకు ఇంటర్మీడియట్ చదువుకొని కుటుంబ పరిస్థితులు బ్రతుకు జీవన విధానం కష్టముతో తన కొడుకు రోజువారి కూలికి వెళ్లి సంపాదనతో మా కుటుంబం గడుస్తుందని ఆమె కన్నీటి పర్వతమైంది. ప్రభుత్వా ధికారులు మా కుటుంబాన్ని భరోసా కల్పించాలని అధికారులు సహాయం చేయాలని ఆందోళన చేసింది. ఈ సన్నివేశం కుటుం బాలకు గిరిజన నాయకులు స్థానిక ప్రజలు కన్నీటితోనివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యానాది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చెంచు మల్లికార్జున వెంకటగిరి మండల గిరిజన అడివయ్య గిరిజనులు మృతుడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కురిచేడులో ఆధార్ సెంటర్ ప్రారంభం



**దర్శి, (రాజధాని వార్తలు):** కురిచేడు మండలంలోని ఆవుల మంద గ్రామ సచివాలయంలో ఒక్క చోటే ఆధార్ సెంటర్ ఉన్నందున మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలోని ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఎదురుకుంటున్న ఇబ్బందులను గమనించిన దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ అయినటువంటి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ ఆదేశానుసారంగా కురిచేడు మండలంలో కురిచేడు సచివాలయం-2 లో ఆధార్ సెంటర్‌ను ఈరోజున ప్రారంభించడం జరిగింది. కావున మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు మరియు కురిచేడు గ్రామ ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయుచున్నారు.

# వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారికి భగవాన్ వెంకయ్య స్వామి వారికి సోమవారం సందర్భంగా రుద్రాభిషేకం పంచసూక్త పారాయణం నిర్వహించడం జరిగినది విశ్వనాథ స్వామి వారికి వెంకయ్య స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నూతన పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పాశం నాగరాజు లావణ్య దంపతులు కుమార్తె పుష్ప ఉభయ దాతలుగా వ్యవహరించారు ఆలయ అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేసారు.





# ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు కోదండ రామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న పోలేరమ్మ అమ్మవారికి ఈరోజు ఆషాడమాసం మూడో మంగళవారం సందర్భంగా శాకాంబరి అలంకరణ పంచామృతాలతోఅభిషేకం నిర్వహించడం జరిగింది మహిళలపై కార్యక్రమంలో పాల్గొని కుంకుమ అర్చనలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గందల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మలు వ్యవహరించారు అర్చకుల శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

# మన వెంకటగిరి - మన ఎంఎల్ఏ కురుగొండ్ల

**డక్కిలి, (రాజధాని వార్తలు):** వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా డక్కిలి మండలములోని ఆల్తూరుపాడు పంచాయతీ నందు నియోజకవర్గ పరిశీలకులు & రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య మరియు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎస్ ఎస్ఆర్ నాయుడులతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆల్తూరుపాడు - చీకిరేనిపల్లి రోడ్డు నుండి ఆల్తూరు పాడు - వెల్లంపల్లి వరకు 55 లక్షలతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించిన కురుగొండ్ల ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడి. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్ల



సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, యూనిట్ ఇంచార్జిలు, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, టిఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యర్థులకు ప్రోత్సాహక బహుమతులు



**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు జడ్పీ బాయ్స్ హై స్కూల్‌లో వరల్డ్ యూత్ స్కిల్ డెవలప్మెంట్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఒకేషనల్ విభాగం తరఫున రిటైల్ బ్యూటిషన్ వెల్నెస్‌లో మెహిందీ బ్యూటిషన్ పోటీలను వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. పదో తరగతిలో మొదటి స్థానం సాధించిన లక్ష్మీసాహితి రెండవ స్థానం సాధించిన మౌనిక మూడో స్థానం సాధించిన శ్రీ లక్ష్మీలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ యువత స్కిల్స్‌లో డెవలప్‌ను పొంది, తమ లక్ష్యాలను సాధించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన దాత నారపరెడ్డి సీతారామరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డిను అభినందించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వైద్యభాగం చైర్మన్ చాణిక్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగాలలోని విజయం సాధించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆయన ఆశించారు. ఈ సందర్భంగా జనసేన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చైతన్య నిర్వహించిన మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకుంది. రిటైల్ విభాగం తరఫున రాంగోపాల్‌కు బ్యూటిషన్ అండ్ వెల్నెస్ తరఫున కృష్ణవేణికి కమ్యూనికేషన్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించిన విశ్రాంత ఉపాధ్యాయుడు మహమ్మద్ రఫీని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ జిల్లా కోఆర్డినేటర్ ఫ్యాన్సీస్ ప్రధానోపాధ్యాయులు అమూల్య తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం చేసిన చేజర్ల

**కోవూరు, (రాజధాని వార్తలు) :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తల్లి చేజర్ల ఆధిలక్షమ్మ 9వ వర్ధంతి సందర్భంగా, ఆమె జ్ఞాపకార్ధంగా కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదానం కార్యక్రమం ను టీడీపీ నేత చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు చేపట్టడం జరిగింది.



# సీతంలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం







**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీతం మరియు బ్రహ్మకుమారీస్ యువ వింగ్ సంయుక్త ఆధ్వర్యంలో "ఏఐ మరియు డిజిటల్ నైపుణ్యాలు" అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. బ్రహ్మకుమారీస్ సంస్థ విలువల ఆధారిత జీవన శైలిని ప్రోత్సహిస్తూ, యువతలో సాత్వికత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బ్రహ్మకుమారీస్ మాధురి మరియు మంజుష తమ ప్రసంగాల ద్వారా విద్యార్థులలో శాంతి, ధ్యానం, కోప నియంత్రణ, స్వీయ అభివృద్ధి, లక్ష్య సాధన వంటి అంశాలపై స్పష్టతనిచ్చారు. వారు "నైపుణ్యాలు మీ కలలకు రెక్కలు, వాటిని బలంగా నిర్మించండి" అనే సందేశాన్ని అందించారు. ధ్యానం ద్వారా మనస్సును నియంత్రించగలగడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. కోపాన్ని గెలవడం ద్వారా నిజమైన ఆత్మవిశ్వాసం పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలలో ఏఐ నైపుణ్యాల ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, సాంకేతికతతో పాటు విలువలతో కూడిన బాధ్యతా యుత జీవితం వైపు దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణ్ రావు మాట్లా డుతూ కార్యక్రమం ద్వారా యువతలో జ్ఞానం, విలువలు మరియు ఆవిష్కరణకు ప్రోత్సాహం కలుగుతుంది అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.డీ వీ రామమూర్తి మాట్లాడుతూ "ఈ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, మన వ్యక్తిత్వాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలి అలాగే మన విలువలను పాటిస్తూ జీవించాలి. డిజిటల్ నైపుణ్యాలతో పాటుగా మన అంతర్గత శాంతి, భావోద్వేగాలపై నియంత్రణ ఉండాలి" అని చెప్పారు. అలాగే బ్రహ్మకుమారీస్ సంస్థతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమములో మెకాని కల్ విభాగాధిపతి సీ హెచ్ వెంకట లక్ష్మీ తదితర విభాగ ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "అశోక్ గజపతిరాజు"కు అభినందనలు తెలిపిన "గోపాలరాజు"



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజును, ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు మంగళవారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. దుస్సాలువాతో అశోకుని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తిత్వం అశోక గజపతిరాజు సొంతం అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా నిలిచారన్నారు. రాజ్యాంగ పరిరక్షకుడు అశోక్ గజపతి రాజు అన్నారు. అశోక్ గజపతిరాజు పదవి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట కొండపల్లి భాస్కర్ నాయుడు, చిరంజీవి రాజు పాల్గొన్నారు.


# అశోక్ గజపతిరాజుకు అభినందనల వెల్లువ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు నియమితులైన నేపథ్యంలో ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు నాయకులు అశోక్ గజపతి రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతాపార్టీ విజయనగరం జిల్లా పూర్వ అధ్యక్షులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పి వి వి గోపాలరాజు, విజయనగరం సౌత్ మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాల కృష్ణ, జొన్నవలస నీటి సంఘం అధ్యక్షులు కంది సీతారామ్, జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుగంగ ఎస్ఈ రాధాకృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** తెలుగుగంగ జీఎన్ఎస్ ఎస్ సర్కిల్ కార్యాలయ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) రాధా కృష్ణమూర్తి తిరుపతిలోని తెలుగు గంగ కార్యాలయంలో సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరి ఈఈగా పనిచేస్తున్న రాధాకృష్ణమూర్తి ఇటీవల పదోన్నతి పొందారు. సుధీర్ఘ కాలంగా ఆయన తెలుగు గంగ విభాగంలో విశిష్ట సేవలు అందించారు. వృత్తి పట్ల ఈయన అంకితభావం, చిత్తశుద్ధిని గుర్తించిన ఉన్నతాధికారులు ఈయన సేవలను పలుమార్లు వివిధ సమావేశాల్లో ప్రశంసించారు. ఇప్పటిదాకా రాధాకృష్ణమూర్తి 6 సార్లు జిల్లా కలెక్టర్ల నుండి ప్రతిభా పురస్కారాలు పొందారు. కొంతకాలం నెల్లూరుజిల్లా ఎస్ఈగా పనిచేసారు. రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ల జిల్లాల పర్యటనలు, సమీక్షా సమయాలు, విపత్తు సమయాల్లో తెలుగు గంగ ప్రాజెక్టు గుర్చి ద్వారా సమగ్ర అవగాహన కల్పించడంలో రాధాకృష్ణమూర్తి మెప్పు పొందారు. ఈ క్రమంలో సోమవారం బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణమూర్తిని తిరుపతి జిల్లా రాపూరు ఈఈ రవిశంకరరెడ్డి,వెంకటగిరి మైనర్ ఇరిగేషన్ ఈఈ బాబు రెడ్డి, రేణిగుంట ఈఈ వెంకటరాజు, తిరుపతి మైనర్ ఇరిగేషన్ ఈఈ ప్రసాద్, కాళహస్తి టీజీపీ ఈఈ సుబ్బరత్నారెడ్డి, కాళహస్తి మైనర్ ఇరిగేషన్ ఈఈ జే శివారెడ్డి, డీఎస్సీ తిరుపతి హరిబాబులు మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ... తనకు శుభాకాంక్షలు తెలిపిన జేఈఈలు, డీఈఈలు, ఈఈలకు ధన్యవాదములు తెలిపారు. తన ఉద్యోగ అనుభవంలో ఉద్యోగుల సహకారం మరువలేనిది అన్నారు. ముమ్మందూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహచర ఉద్యోగుల సహకారంతో తెలుగు గంగ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొచ్చేలా పనిచేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రివర్యులు,స్దానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు నూతన ఎస్ఈ రాధాకృష్ణమూర్తి ఈసందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశాం

## - ఇప్పుడూ అదే స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం : భీమిలి ఎమ్మెల్యే గంటా





**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** రూ.4,700 కోట్లు ఖర్చు చేసి 2014 – 19 లో అభివృద్ధి అంటే ఏంటో భీమిలి నియోజకవర్గ ప్రజానీ కానికి చూపించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.1.77 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. వార్డులో ఏడాది కాలంలో రూ.5 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, 2014– 19 మధ్యలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. రూ.200 పెన్షన్ ను రూ. వెయ్యి.. రూ.వెయ్యి పెన్షన్ ను రూ.2 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచారని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రతి బిడ్డ చదువుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ఉచిత గ్యాస్ సిలిండర్లు.. వంటి హామీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు.. రైతులకు అన్నదాత సుఖీభవ.. పథకాలను వచ్చే నెల నుంచి అందిస్తున్నామని వెల్లడించారు. నిరుద్యోగ భృతి వంటి హామీలను తొందర్లోనే అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్.హెచ్. కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం.. అభివృద్ధి గురించి వివరించారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, 6 వార్డు నాయకులు గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, మాన్యాల సోంబాబు, నాగోతి శివాజీ, మొల్లి లక్ష్మణరావు, బోయి వెంకట రమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు, పోతిన ప్రసాద్, నాగోతి సూర్యప్రకాష్, నారాయణరావు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

6 వ వార్డులో ప్రతిపాదిత పనులివే: జీవీఎంసీ 6 వార్డు పరిధిలోని రూ.1.77 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, వాకింగ్ ట్రాక్, ప్రహరీ గోడల వివరాలివే: రూ.44 లక్షలతో ఉత్కర్ష అపార్ట్మెంట్ నుంచి నవోదయ డబుల్ రోడ్డు వరకు బీటీ రోడ్డు.. రూ.34 లక్షలతో బక్కన్నపాలెం బ్రైట్ బడ్డీస్ స్కూల్ నుంచి ప్రభుత్వ దివ్యాంగుల ఐటీఐ కాలేజీ వరకు డ్రెయిన్లు, కల్వర్టులు నిర్మించనున్నారు. మిగిలిన రూ.99.78 లక్షలతో డి.ఆర్.కె. రాజు లే అవుట్ సమీపంలో కల్వర్టు, కొమ్మాది వాటర్ పాండ్ దగ్గర వాకింగ్ ట్రాక్.. రైలింగ్.. పచ్చదనం పెంచడానికి అవసరమైన వసతులు.. చిల్డ్రన్ ప్లే ఏరియా.. జిమ్ పరికరాలు.. అలాగే ఏపీ హెచ్.బి. కాలనీలో కేకే ఫంక్షన్ హాల్ నుంచి సిల్వర్ స్క్వేర్ అపార్ట్మెంట్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తారు.

# గజపతినగరం తాలూకా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం - అధ్యక్షులుగా నాగేశ్వరరావు ఎన్నిక




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన గజపతినగరం తాలూకా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల అధికారిగా వ్యవహ రించిన కర్రోతు రాజ్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్) పర్యవేక్షణ లో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా జి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్.రాజశేఖర్, కార్యదర్శిగా ఎంవిఆర్ సన్యాసిరావు, సహాయ కార్యదర్శిగా పిఎస్వి ప్రసాదరావు, కోశాధికారిగా ఆర్ నవీన్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా కర్రోతు రాజకుమార్, పరిశీలికునిగా పీఎం రవికుమార్ వ్యవహ రించారు. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారి రాజ్ కుమార్ ప్రమాణం చేయించారు.

# నియోజకవర్గ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్‌కు చెందిన తగరపువలస, ఆనందపురం, పద్మనాభం ప్రాంతాల జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నికలు తగరపువలసలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో జరగగా ప్రశాంత వాతావర ణంలో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పలు మీడియా సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిపిన ఎన్నికల్లో పలు పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా బోని ఈశ్వర్ కుమార్ (లీడర్), ప్రధాన కార్యదర్శిగా దొంతల చిన్న శ్రీను (ప్రజాశక్తి) బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా రౌతు నాగరాజు (విశాలాంధ్ర), బూసర శ్రీనివాసరావు (ప్రైమ్ 9 టీవీ), కార్యదర్శిగా కోరాడ సూరిబాబు (ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా కోలా వెంకట శివప్రసాద్ (హెచ్ఎన్ టీవీ) ఎంపికయ్యారు. అలాగే గౌరవాధ్యక్షునిగా గేదెల శ్రీనివాసరెడ్డి (సాక్షి), సలహాదారుగా వర్మ (ఆంధ్రజ్యోతి), క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిగా బుగత అప్పలనాయుడు (వార్త) నియమితులయ్యారు. మహిళా విభాగంలో కోఆప్షన్ మెంబర్గా ఎం.జ్యోతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గాన్ని అనేక మంది జర్నలిస్టులు అభినందించారు. సమగ్రంగా ఈ కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి



**పార్వతీపురం మన్యం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు బోనాల విజయచంద్ర ఆధ్వర్యంలో ముందడుగు కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గౌరవ మంత్రివర్యులు సాంఘిక సంక్షేమ శాఖ మహత్యులు గౌరవనీయులు డోల వీరాంజనేయ స్వామి కి మన్యం జిల్లా పంచ వృత్తుల విశ్వబ్రాహ్మణ సమస్యలు వినతి పత్రము ద్వారా వారికి అందజేయడం జరిగినది వారు చదివి మన సమస్యలను స్పందించి సీఎం దృష్టికి తీసుకువెళ్లి మన సమస్యను పరీక్షించుతానని వారు మాట ఇవ్వడం జరిగినది పార్వతిపురం జిల్లా పంచవృత్తుల విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు చెరుకూరి ఈశ్వరరావు ఆచారి గౌరవాధ్యక్షులు బి రంగా ప్రధాన కార్యదర్శి పి అనంత ఆచారి కోశాధికారి ఎన్ శంకర్ రావు ఆచారి వర్కింగ్ ప్రెసిడెంట్ వి కూర్మచారి ఉపాధ్యక్షులు ఎం పారతదేశం పాల్గొనడం జరిగింది జై విశ్వకర్మ జై విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆశిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని పంచ వృత్తుల విశ్వబ్రాహ్మణ వృత్తి చేసినటువంటి కులాన్ని ప్రభుత్వం అండదండలుగా ఉండాలని సదా వీరబ్రహ్మేంద్ర స్వామిని ప్రార్థిస్తూ ప్రభుత్వంకు ప్రాధేయపడుతున్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలు.

# సంపాదకీయం

## మోదీ వారసుడిపై చర్చ అవసరమా?

డెబ్బైతొమ్మిదేళ్ల ట్రంప్ ఉదయాన్నే ఏ ట్వీట్ చేస్తారా అని ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, కొద్ది పదాల్లో ఆయన వెల్లడించే అభిప్రాయాలు ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు, ప్రభుత్వాల విధానాలనూ ప్రభావితం చేస్తున్నాయని విదేశాంగ వ్యవహారాల నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. పెద్ద నోట్ల రద్దును ప్రకటించి అరగంటలో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసిన, వ్యవస్థలపై పట్టుబిగించిన నరేంద్రమోదీకి వచ్చే సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండనున్నాయి. పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా కనిపించే మోదీ గురించి తెలియని భారతీయుడు ఇప్పుడు ఈ దేశంలో ఎక్కడా ఉండడు. అయిదుసార్లు రష్యా అధ్యక్షుడుగా గెలిచిన 74 ఏళ్ల పుతిన్ వర్తమాన ప్రపంచ శక్తిమంతమైన నాయకుల్లో ఒకరు. 75 సంవత్సరాలు ఇప్పటికే నిండిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవాళ క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వ విధానాలే దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని, 70 సంవత్సరాల వయసులో ప్రధాని అయిన పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించకపోతే ఇవాళ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉండేది కాదని మంగళవారం చంద్రబాబు ఢిల్లీలో పీవీ స్మారకోపన్యాసం వెలువరిస్తూ చెప్పారు. దేశ రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేందుకు నాయకుల వయసుతో నిమిత్తం ఉండదని, ప్రజల అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా నాయకులు క్రియాశీలంగా ఉన్నంతకాలం వారు తమ రాజకీయ జీవితంలో కొనసాగుతూనే ఉంటారని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజా జీవనంలో ఉన్నవారు 75 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇతరులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల అన్నమాటలు తీవ్ర చర్చను ఎందుకు ప్రేరేపిస్తున్నాయి? రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంటే బీజేపీ మాతృసంస్థ. బీజేపీలో ఉన్న అగ్రనాయకులంతా 'సంఘ్' నుంచి వచ్చినవారే. 'ఒక్కసారి స్వయం సేవకుడైతే జీవితాంతం స్వయం సేవకుడే' అని దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి సగర్వంగా ప్రకటించారు. గత ఏప్రిల్ తుదినాళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లినప్పుడు స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'మనం..' అనే పదాన్ని ఉపయోగించారు. తాను స్వయం సేవకుడిని కాదని మోదీ ఎప్పుడూ అనలేదు. ఇంతకూ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై చర్చిస్తున్నది ఎవరు అన్నది ప్రధానం. భాగవత్ అలా ప్రకటించగానే కాంగ్రెస్ నేతలు సంబరపడిపోయారు. తన మనుగడకు మోదీ ఎంత ప్రమాదకరమో కాంగ్రెస్ భావిస్తున్నందువల్లే ఆ పార్టీ నాయకులు సంబరాన్ని ప్రకటించా రనడంలో అతిశయోక్తి లేదు. 2014లో మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచీ కాంగ్రెస్ జీవన్మరణ సంఘర్షణ చేస్తూనే ఉన్నది. ఒకో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతూ వస్తోంది. మోదీని ఢీకొనడానికి బలమైన రాజకీయ కార్యాచరణ ఎలా నిర్మించాలా అన్న విషయం కాంగ్రెస్ నేతలకు అంతు పట్టడం లేదు. మోదీనే కాదు, ఆయన మూలంగా విస్తరిస్తోన్న భావజాలాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ భావజాలం కాంగ్రెస్ కానీ, ఇతర ప్రతిపక్షాలు కానీ, వామపక్ష మేధావులు కానీ ఇంకా సమకూర్చుకోవాల్సి ఉన్నది. అందువల్ల తాము ఓడించలేని మోదీని సంఘ్ పరివార్ పక్కకు తప్పిస్తుందని ఆశపడడంలో అర్థం లేదు. మోదీ ఉన్నా, లేకపోయినా మోదీ ఒక మహాశక్తిగా రూపొందడానికి కారణమైన భావజాలాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు శక్తులు ఎలా ఎదుర్కోగలవా అని సామాజిక విశ్లేషకులు ఆలోచిస్తున్నారు. 82 ఏళ్లు నిండిన మల్లికార్జున ఖర్గేని పార్టీ అధ్యక్షుడుగా, 78 ఏళ్ల వయసులో సోనియాను రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగిస్తున్న కాంగ్రెస్ ఇతర పార్టీల నేతల వయసు గురించి మాట్లాడడం అసమంజసంగానే ఉంటుంది. మోదీ స్వయం సేవకుడే. అంతమాత్రాన మోహన్ భాగవత్ వ్యక్తం చేసిన అభిప్రాయం మోదీకి కూడా వర్తిస్తుందని అనడానికి వీల్లేదు. బహుశా, భాగవత్ స్వయంగా తన గురించి ఈ అభిప్రాయం వ్యక్తం చేసి ఉండవచ్చు. ఆయనకు కూడా సెప్టెంబర్‌లోనే 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. గత ఏప్రిల్‌లో మోదీ నాగపూర్‌కు వెళ్లినప్పుడు ఆయనను పదవీ విరమణ చేయమని సంఘ్ అడిగిందని శివసేన నేత సంజయ్ రౌత్ చెప్పారు. మోదీ త్వరలో పదవీ విరమణ చేస్తారని, అమిత్ షాకు అధికారం అప్పజెబుతారని గత ఏడాది ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఊహాగానం చేశారు. అసలు బీజేపీ వ్యవహారాలపై మాట్లాడే హక్కు వారికేమున్నది? ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే కేజ్రీవాల్, సంజయ్ రౌత్ వ్యాఖ్యానించినప్పుడు అమిత్ షా, దేవేంద్ర ఫడణవీస్ వంటి నేతలు వెంటనే ఖండించారు. 75 సంవత్సరాలు దాటినంత మాత్రాన మోదీ పదవీ విరమణ చేయాలన్న నిబంధన ఏమీ లేదని వారు స్పష్టం చేశారు. గమనార్హమేమిటంటే మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందిస్తూ మోదీని సంఘ్ ఇంటికి పంపాలనుకుంటున్నదని వ్యాఖ్యానిస్తే బీజేపీ నేతలు ఎవరూ మాట్లాడలేదు. అంతా నీరవ నిశ్శబ్దం నెలకొన్నది. అయినప్పటికీ భాగవత్ వ్యాఖ్యలు మోదీకి వర్తిస్తాయని చెప్పేందుకు వీల్లేదు. ఎందుకంటే సంఘ్ పెద్దల వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఎవరూ వ్యాఖ్యానించే అవకాశం ఏ మాత్రం లేదు. ఇది సంఘ్‌లోనూ, పార్టీలోనూ అందరూ పాటించే క్రమశిక్షణ. సంఘ్ పెద్దలు ఏ వ్యాఖ్యలు చేసినా అది తమ అంతర్గత వ్యవహారమని వారు భావిస్తారు. అంతేకాదు, మోదీ పది సంవత్సరాలకు పైగా అధికారంలో ఉన్నా, బీజేపీలో ఎక్కడా ఆయనకు వ్యతిరేకంగా రణ గొణ ధ్వనులు వినిపించలేదు. మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ బీజేపీ నేతలు ఆమోదించారు.

# హర్షిని చదువుకు ఆర్థిక సాయం



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి తూర్పుకాపు వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశము దేవునిగుమ్మం సీతారామ దేవాలయం సమావేశ మందిరములో తేదీ 13.7.25 ఆదివారం ఉదయం 10 గంటలకు సంఘ అధ్యక్షులు పలక రాము అధ్యక్షతన సమావేశం జరిగినది.

తీర్మానం.... కొచ్చర్ల హర్షిని దరఖాస్తు పరిశీలించి హర్షినికి ఫీజులు పుస్తకాలకు ఆర్థిక సాయం అందించుటకు సంఘ పెద్దలు నిధులు సమకూర్చుటకు తీర్మానించడం అయినది 2) అనకాపల్లి శాసనసభ్యులు గౌరవనీయులు కొణతాల రామకృష్ణని కలిసి కళ్యాణమండపం నిర్మాణమునకు అవసరమగు స్థలము వివరములు తెలియజేయవలసిందిగా సదరు ఎమ్మెల్యే చెప్పినందున స్థల వివరములు కాదండి ఈ సమావేశానికి తెలియజేయుటకు కమిటీ పెద్దలు ఎమ్మెల్యే గారికి వివరించుటకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం అయినది. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ పెద్దలు యడ్ల త్రినాధరావు ప్రధాన కార్యదర్శి పలక సత్యనారాయణ మాజీ కార్యదర్శి నల్లాల శ్రీనివాసరావు అల్లు త్రినాథ్ బోడాల వేణుగోపాల్ కోట్ని అయ్యన్న దొరపప్పల ఆదినారాయణ మాస్టారు సతివాడ జగదీశ్వరరావు తాడి చక్రవర్తి ఎలమంచిలి రమణబాబు బోలిశెట్టి మాధవ్ ఆర్టీసీ సత్యనారాయణ తాకాసి విశ్వేశ్వరరావు తత్రమూర్తి బొలిశెట్టి శ్రీనివాసరావు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తదితర పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# నా జీవితం "ప్రజాసేవకే అంకితం" : శాసనసభ్యులు గొండు శంకర్

### - సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మార్క్





**శ్రీకాకుళం రూరల్, (రాజధాని వార్తలు):** నా జీవితం ప్రజాసేవకే అంకితమని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా శ్రీకాకుళం రూరల్ కుందువానిపేట గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి, సమస్యలను తెలుసుకుంటూ, సత్వరమే కొన్ని సమస్యలకు పరిస్కారం చూపిస్తున్న ఎమ్యెల్యే గొండు. శంకర్ తన మార్క్ ను చూపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను నేరుగా తెలుసుకొనేందుకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, వినే సమస్య కన్నా, కళ్ళతో చూస్తే సమస్య పూర్తి వివరాలు, పరిస్కార మార్గాలు సుగమనం అవుతున్నాయన్నారు. కూటమిప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బావితర నేత నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకాకుళం రూరల్ కుందువానిపేట గ్రామ పరిధిలోని వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధి, విజయాలను వివరించారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ముకాళ్ళ శ్రీనివాసరావు, సూరాడ అప్పన్న గ్రామ పెద్దలు వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా 10వ మహాసభ జయప్రదం చేయండి

### - అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజా

**మైలవరం, (రాజధాని వార్తలు):** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 10వ ఎన్టీఆర్ జిల్లా మహాసభ నందిగామ పట్టణంలో జరుగుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ సిహెచ్ సుప్రజా మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు వెట్టి చాకిరి చేయవలసిన పరిస్థితి నెలకొందని ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప అంగన్వాడి వర్కర్ల వెతలు వారి మారే పరిస్థితి లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాములో 42 రోజులు సమ్మె ఫలితంగా 11 డిమాండ్లకు ప్రభుత్వం మినిట్స్ ఇచ్చిందని, కూట మి ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అంగన్వాడీ వేతనాలు పెంపుపై ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా లేవని అన్నారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ విధానంతో ఫోన్లు పనిచేయక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే ఎఫ్ ఆర్ ఎఫ్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అడుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మహాసభలు ప్రారంభమైనయని ఈ మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతి ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వానికి పట్టకూడదు అంటే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్స్కు వర్తిం పచేయాలని, అంగన్వాడీల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో గత ప్రభుత్వం కన్నా దుర్మార్గమైన పరిస్థితి ఈ ప్రభుత్వానికి పడతాదని హెచ్చరించారు.

# మైలవరం కోర్టులో మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారంకై స్పెషల్ డ్రైవ్ : జడ్జి ఎం శైలజ




**మైలవరం, (రాజధాని వార్తలు):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారంకై రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం మైలవరం కోర్టులో మంగళవారం ఉదయం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు మండల న్యాయసేవాధికారి సంస్థ జూనియర్ సివిల్ జడ్జి ఎం శైలజ తెలిపారు. లిమీడియేషన్ ఫర్ ది నేషన్ కార్యక్రమంలో భాగంగా వివాహ సంబంధమైన వివాదాలు, ప్రమాద కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, భూముల పంపకాల కేసులు తదితర కేసులు అన్నిటిని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రమేష్‌బాబు జి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు వీటీ కిషోర్, ముల్లంగి రవికుమార్ న్యాయవాదులు పి రాము, పి రవి కిషోర్, ఎం తనూజ్, శివ, మహిళా న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రత్నాకర్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు, అభిమానులు

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో రింగ్ రోడ్డు లక్ష్మీనారాయణనగర్‌లో అట్టహాసంగా జరిగాయి. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి చంద్రబాబు, లోకేష్ నాయకత్వం పేదలకు దుస్తులు, రోగులకు పండ్లు పంపిణీ వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారి సమక్షంలో పేదలకు నిత్యవసరాలు, వస్త్రాలను రత్నాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేగికాయల మురళీ, అందే రమణ, పెంటకోట రాము, గోపి, ప్రసాద్, సన్యాసి రావు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు బాబి, వంగపాటి రాజారావు, పలకా కాసులు, రాబాక ఇంద్రకుమార్, మళ్ల రామకృష్ణ, పట్టణ బాలకృష్ణ ప్యాన్స్ నాయుడు, బాబా, రేకా రమణ మూర్తి, సూరిబాబు, ఆర్ఎంపి వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు, సత్యనారాయణ, కోట్నీ రామకృష్ణ, మళ్ల రామబుజ్జి, మళ్ల సంతోష్, శ్రీనివాసరావు, టీడీపీ మహిళా నాయకులు ఉమా, హేమ, వేగి వెంకట్రావు, కోటిపల్లి శ్రీను, బాబి, కరక రాజు, జీవీఎంసి అధికారులు, పట్టణ విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘాల ప్రతినిదులు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డు కళాసీల సంఘం ప్రతినిధులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు, నియోజకవర్గ పలువురు యువకులు, పలు సంఘాల నాయకులు పెద్దఎత్తున రత్నాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు పండ్ల పంపిణీ దాడి రత్నాకర్ జన్మదిన సందర్భంగా తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంచడం జరిగింది.

# నాతవరం డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కె.మూర్తిబాబు

**నాతవరం, (రాజధాని వార్తలు):** నాతవరం డిప్యూటీ ఎంపీడీవోగా కె.మూర్తిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన డిప్యూటీ ఎంపీడీవో ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి అల్లూరి సీతారాం జిల్లా డుంబ్రిగూడ మండలం బదిలీ అయ్యారు. అనంతరం ఈరోజు మాడుగుల పంచాయతీ ఈ.వోగా పనిచేస్తూ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా నాతవరం మండలంకు ప్రభుత్వం నియమించింది. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు మరియు మండల పరిషత్ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో రైల్వే అధ్యయన పర్యటనలో చైర్మన్ డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన పాల్గొన్న రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్ జమ్ము కాశ్మీర్ రాష్ట్రములో కత్రాలో నార్తర్న్ రైల్వే సమక్షంలో రైల్వే బోర్డు కమిటీ సభ్యులు మరియు రైల్వే ఉన్నతాధికారులతో సోమవారం అధ్యయన పర్యటన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సి.ఎం రమేష్ రైల్వే సొరంగాలు మరియు వంతెనలు మరియు ఆర్ ఓ బి నిర్మాణాలు గురించి మరియు నిర్వహణలు గురించి కమిటీ సభ్యులు రైల్వే ఉన్నత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కోచ్‌ల నిర్వహణ తదితర అంశాలు గురించి కమిటీ సభ్యులు మరియు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు.

# వైరల్ వయ్యారితో మరోసారి దేవి మ్యాజిక్!



టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్‌లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. ఎన్నో బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ తో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తాజాగా "జూనియర్" సినిమాలోని "వైరల్ వయ్యారి" పాటతో మరోసారి తన టాలెంట్‌ను నిరూపించుకున్నాడు. కొత్త హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాలో.. ఈ మెలోడియస్ అండ్ మాస్ మిక్స్ చేసిన పాట హిట్ అయి, ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు రీల్స్ మోత మొదలైపోయింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా వయ్యారి పాట ప్రతి ఫోన్‌లో వినిపిస్తోంది. డీఎస్పీ కంపోజ్ చేసిన మ్యూజిక్ మాత్రమే కాదు, క్యాచీ లిరిక్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. సంగీత ప్రవాహానికి తోడు, శ్రీలీల ఎక్స్‌ప్రెషన్స్, కిరీటి ఎనర్జీ పాటను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి. ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే.. కొత్త హీరో కోసం డీఎస్పీ వేసిన సంగీతం ఇది. స్టార్ హీరో లేకపోయినా.. అలాంటి హై ఎనర్జీ సాంగ్ ఇవ్వగల శక్తి డీఎస్పీకే సాధ్యమవుతుంది. తను చేసే ప్రతీ పనిలోనూ డెడికేషన్, కష్టపడే పనితనం కనిపిస్తాయి. అందుకే చిన్న సినిమాగా స్టార్ట్ అయిన "జూనియర్" మూవీకి నేషనల్ లెవెల్ రిచ్ వచ్చింది. ఇటీవల కాలంలో పుష్ప 2, తండేల్, కుబేరా సినిమాలకి సంగీతం అందించిన డీఎస్పీ.. ఇప్పుడు "జూనియర్" పాటతో మరో మ్యూజిక్ సంచలనం నమోదు చేశాడు. ఆయన్ని ఎందుకు హిట్ మెషీన్ అంటారో మరోసారి రుజువైంది. పాటలతో సినిమాల రేంజ్‌ను పెంచగల సత్తా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకనే చెప్పాలి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాటకు డ్యాన్స్ చేసే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక డీఎస్పీ చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాలో హైలైట్ అయ్యే అవకాశం ఉంది. "కుబేరా" టీజర్‌లో వినిపించిన బీజీఎమ్ ఇప్పటికే ప్రేక్షకులను ఫిదా చేసింది. అలాగే "వైరల్ వయ్యారి" పాట సినిమా రిలీజ్‌కి ముందు ఓ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. మొత్తానికి, డీఎస్పీ మాస్ అంటే మాస్, మెలోడి అంటే మెలోడి అన్నట్టుగా.. అన్ని జానర్లలోనూ విజయం సాధించగల మ్యూజిక్ బ్రహ్మ అని మరోసారి నిరూపితమైంది. స్టార్ హీరో లేకపోయినా, డీఎస్పీ ఉన్నాడంటే మ్యూజిక్‌కి మేజర్ బజ్ ఉంటుందని ఈ పాటతో తేలిపోయింది. ఇక "వైరల్ వయ్యారి" ఎంతలా సాంగ్ హిట్టయిందో.. సినిమా రిలీజ్ తర్వాత పూర్తిగా తెలుస్తుంది.

# హరిహర వీరమల్లు బిజినెస్.. ఓ రిస్కుకు సిద్ధమైన నిర్మాత




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఎపిక్ "హరిహర వీరమల్లు: పార్ట్ 1 – స్వోర్డ్ VS స్పిరిట్" సినిమాపై టాలీవుడ్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్ విడుదలతో ఈ సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. పవన్ కొత్త అవతారం, విజువల్ ప్రెజెంటేషన్, కీరవాణి సంగీతం అన్నీ కలిసి ఈ సినిమాను ప్రేక్షకుల్లో బలమైన బజ్‌తో నిలిపాయి. సినిమా విడుదల సమీపిస్తున్నప్పటికీ, నిర్మాతల దృక్పథం మాత్రం బిజినెస్ పరంగా ఎలాంటి తొందర పడకుండా స్ట్రాటజిక్‌గా సాగుతోంది. ప్రస్తుతం థియేట్రికల్ బిజినెస్ రంగంలో హరిహర వీరమల్లు చిత్ర బృందం జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. మిగతా ఏరియాల డీల్స్ కోసం చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటివరకు చాలా ప్రాంతాల్లో ఫైనల్ డీల్ కుదరలేదని సమాచారం. సినిమా హై బడ్జెట్, పవన్ రాజకీయ స్థితిగతుల నేపథ్యంలో, నిర్మాతలు డిస్ట్రిబ్యూషన్ విషయంలో చాలా బలమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ప్రత్యేకించి కొన్ని కీలక ప్రాంతాల్లో డైరెక్ట్ ఓన్షిప్ విడుదల వైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా నైజాం ఏరియాకు సంబంధించి ఓ ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ ఏరియాలో సినిమా హక్కులు ఎవరికీ అమ్మకుండా, నిర్మాత రత్నం స్వయంగా విడుదల చేసేందుకు సిద్ధమయ్యారట. ఇప్పటికే డిస్ట్రిబ్యూషన్ ద్వారా కొన్ని సినిమాలు స్వయంగా రిలీజ్ చేసిన అనుభవం ఆయనకు ఉండటంతో, నైజాంలో మార్కెట్ రీచ్, పవన్ ఫాలోయింగ్‌ను దృష్టిలో పెట్టుకుని స్వయంగా రిలీజ్ చేయాలన్న నిర్ణయానికి వచ్చారని సమాచారం. దీంతో నైజాంలో ప్రాఫిట్ మొత్తం నిర్మాతలకే చేరే అవకాశం ఉండనుంది. ఇటీవల సినిమా సెన్సార్ పూర్తై U/A సర్టిఫికెట్ పొందింది. విడుదలకు అన్నీ సిద్ధమయ్యాయి. జూలై 24న హరిహర వీరమల్లు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. మాస్ అండ్ క్లాస్‌ను కలిపే కంటెంట్‌తో ఈ సినిమా థియేటర్లలో కొత్త అనుభూతిని ఇవ్వబోతోందన్న నమ్మకం మేకర్స్‌కు ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో పవన్ కళ్యాణ్ కూడా నేరుగా పాల్గొనాలన్న ఆలోచనలో ఉన్నారన్న టాక్ ఫిలింనగర్ వర్గాల్లో వినిపిస్తోంది. బాబీ డియోల్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు విజువల్స్, మ్యూజిక్ బలమైన ప్లస్ పాయింట్లుగా నిలవబోతున్నాయి. సినిమా విడుదలకు ముందు బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోల ప్లానింగ్ కూడా మొదలైంది. నైజాంలో స్వయంగా విడుదలతో నిర్మాతల ధైర్యం చూస్తుంటే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఓ సంచలనం సృష్టించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

# దిష్టి తగిలేలా మెగా క్యూట్ కపుల్



టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్–లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్–లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి కలిసి సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది, ఆ స్నేహం కాస్త ప్రేమగా మారింది. రెండు ఫ్యామిలీలను ఒప్పించి వీరు వైభవంగా పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం గర్భవతిగా ఉన్న లావణ్య త్రిపాఠితో వరుణ్ తేజ్ హాలీడే ట్రిప్‌ను ప్లాన్ చేశాడు. ఇద్దరూ చాలా సరదాగా లైఫ్‌ను ఎంజాయ్ చేస్తూ, ప్రస్తుతం లావణ్యను ఎక్కువ ప్రశాంతంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు. గర్భం దాల్చడంతో లావణ్య త్రిపాఠి ఇప్పటికే కమిట్ అయిన సినిమాలను పూర్తి చేసింది. కొత్తగా సినిమాలను కమిట్ కాలేదు. వచ్చే ఏడాదిలో లేదా, ఆ తర్వాత అయినా లావణ్య త్రిపాఠి రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్నాడు. వీటీ15 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ హర్రర్ కామెడీ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమా రూపొందుతోంది. కొరియన్ హర్రర్ డ్రామాకు ఇది రీమేక్‌గా రూపొందుతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సినిమాలో కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమాకు ఆయన కామెడీ ప్రధాన ఆకర్షణగా నిలువబోతుంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారు. విడుదల తేదీపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# సితార లక్ మాస్ రాజాకు కలిసి వచ్చేనా...!



రవితేజ మళ్లీ వరుస ఫ్లాప్స్‌తో సతమతం అవుతున్నాడు. తీవ్రమైన ఒడిదొడుకుల మధ్య ఉన్న సమయంలో వచ్చిన క్రాక్ మూవీ రవితేజను నిలబెట్టింది. ఆ తర్వాత ధమాకా సినిమా దాదాపుగా వంద కోట్ల వసూళ్లు సాధించడంతో రవి తేజ ఫుల్ ఫామ్‌లోకి వచ్చాడని అంతా అనుకున్నారు. కానీ రవితేజ ధమాకా సినిమా హిట్ తర్వాత ఇప్పటి వరకు మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకోలేక పోయాడు. రవితేజ పనైపోయిందంటూ మరోసారి ఆయన యాంటీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇలా నెగటివ్ ప్రచారం జరిగిన ప్రతిసారి రవితేజకి లక్ కలిసి వచ్చి హిట్ పడ్డ సందర్భాలు ఉన్నాయి. అందుకే ప్రస్తుతం ఆయన చేస్తున్న మాస్ జాతర సినిమాపై అంచనాలు ఉన్నాయి. సామజవరగమన రచయిత భాను భోగవరపు దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో నాగ వంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నుంచి సినిమా వస్తుంది అంటే మినిమం గ్యారెంటీ అనే నమ్మకం ఉంది. నిర్మాత నాగవంశీతో పాటు, అండర్ గ్రౌండ్‌లో చాలా మంది కథ విన్న తర్వాత, చాలా మార్పులు జరిగిన తర్వాత సినిమా పట్టాలెక్కుతోంది. ఈ క్రమంలో త్రివిక్రమ్ నుంచి కూడా సినిమా కథకు ఓకే రావాల్సి ఉంటుంది. ఆయన చేతిలో పడ్డప్పుడు తనవంతు ఇన్‌పుట్స్ ఇస్తాడని అంటారు. ఆయన ఫ్యామిలీ కూడా ఈ సినిమా నిర్మాణంలో ఉంది. కనుక ఆయన బాధ్యతాయుతంగా స్క్రిప్ట్‌లో సూచనలు చేస్తాడట. 'మాస్ జాతర' విషయంలో కూడా సితార సినిమాలు అన్నింటికి జరిగిన విధంగానే స్క్రిప్ట్ వర్క్ మొదలుకుని షూటింగ్ వరకు త్రివిక్రమ్ సూచనలు అందుతున్నాయని టాక్ వినిపిస్తుంది. ఆ విషయంలో నిజం ఎంత ఉందో తెలియదు కానీ, ఇన్ సైడ్ టాక్ ప్రకారం మాస్ జాతర సినిమా పట్ల రవితేజ చాలా నమ్మకంతో ఉన్నాడు. పక్కా కమర్షియల్ ధమాకా మూవీగా మాస్ జాతర ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. రవితేజతో ఈ సినిమాలో శ్రీలీల నటించింది. వీరిద్దరి కాంబోలో వచ్చిన ధమాకా సినిమా హిట్ కావడంతో వీరిద్దరినీ హిట్ పెయిర్‌గా ప్రేక్షకులు భావిస్తున్నారు. దాంతో మాస్ జాతర సినిమాకు అది కలిసి వచ్చే అంశం అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలు ఎక్కువగా విజయాన్ని సొంతం చేసుకుంటున్న కారణంగా వారిని లక్కీ సంస్థగా పిలుస్తున్నారు. సితార వారి లక్ కలిసి వస్తే రవితేజకు మాస్ జాతర సినిమా హిట్ కావడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మాస్ జాతర సినిమాలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు. ఇప్పటి వరకు ఏ తెలుగు పెద్ద హీరో ఇలా రైల్వే పోలీస్ పాత్రలో కనిపించలేదు. కనుక కథ చాలా కొత్తగా ఉంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే వచ్చిన టీజర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. వచ్చే నెల 27న వినాయక చవితి సందర్భంగా మాస్ జాతర ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రవితేజ వరుస ఫ్లాప్స్‌కు ఈ జాతర బ్రేక్ వేసేనా చూడాలి.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

## - 125 మందికి ఉచిత వైద్య పరీక్షలు : హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మీ నరేన్




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని గజపతినగరం డాక్టర్ బి.ఎస్.ఆర్ హాస్పిటల్, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ మెగా వైద్య శిబిరంలో 125 మంది రోగులు పాల్గొనగా, వారందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ బి.ఎస్.ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మీ నరేన్ తెలియజేశారు. అలాగే ఉచితంగా రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శరత్ పాత్రో (కార్డియాలజిస్ట్), డాక్టర్ బాల ప్రదీప్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ ప్రవర్ధన్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ సతీష్ రెడ్డి (ఈ ఎన్‌టి), డాక్టర్ పద్మావతి (గైనకాలజిస్ట్) పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. పదిమంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద ఎంపిక చేశారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, హాస్పటల్ సిబ్బందికి, లైన్స్ క్లబ్ సభ్యులకు, మీడియాకు, బి ఎస్ ఆర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మీ నరేన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఎ.స్సార్. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మీనరేన్, వై.ఎస్.ఆర్.సి.పి మండల నాయకులు కరణం ఆదినారాయణ, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రామదాసు కండ్రిగలో సూపరి పాలన తొలి అడుగు



**మనుబోలు, (రాజధాని వార్తలు):** సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశానుసారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు మరియు ఇతర ప్రజల సమస్యల్ని తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టి ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇస్తూ ఇంటింటికీ తిరుగుతూ రామదాసు కండ్రిగ గ్రామం బూత్-224 కన్వీనర్ చాట్ల వెంకట నరసింహారావు మరియు టిడిపి కార్యకర్తలు మల్లి కోటేశ్వరరావు చల్లా చెంచయ్య, కృష్ణయ్య, వలిపి. వెంకటేష్. మల్లి నాగుర్ రౌతు వెంకటేష్ మొండెం వెంకట సుబ్బయ్య మల్లి.చెంచయ్య బొడ్డు వెంకట రమణయ్య మరియు ఇతర టిడిపి కార్యకర్తలతో కలసి పాల్గొన్న మాజీ ఎం పీ టీ సి చాట్ల. వెంకట సుబ్బయ్య.

# ఆటో బోల్తా వ్యక్తి మృతి



**రాపూరు, (రాజధాని వార్తలు):** ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన రాపూరు మండలం పెనుబర్తి జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.. రాపూరు మండలం గోనుపల్లి నుంచి ప్రయాణికులు ఆటో రాపూరుకి వస్తుండగా ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో పెనుబర్తి సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పసుపులేటి మస్తానయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నాడు..ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మీయత చాటుకున్న చాటగొట్ల

## - సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి




**సంగం, (రాజధాని వార్తలు):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పొదలకూరు మండలం చాట గొట్లలో సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతిరెడ్డి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చాటగుట్ల గ్రామస్తులు వారిని ఘనంగా స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఊరంతా పర్యటించి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాజగోపాల్ రెడ్డి, శృతి వివరించారు. గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన పలు సమస్యలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. చాటగొట్ల వద్ద ఆర్టీసీ బస్సుల స్టాపింగ్, విద్యుత్ సమస్యల పరిష్కారానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, చెరువు కట్ట పటిష్టానికి భరోసా కల్పించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలని పిలుపు ఇచ్చారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని, ఆదరించి ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటామన్న సోమిరెడ్డి దంపతులు, సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలందరూ తమ కుటుంబసభ్యులని, వారికి ఏ కష్టం వచ్చినా ఇంటి బిడ్డలా అండగా ఉంటామన్న వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో వ్యాపారంలో మెళకువలను నేర్చుకోండి : కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు , (రాజధాని వార్తలు):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ ద్వారా వ్యాపారంలో మెళకువలను పెంపొం దించుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఏపీజే అబ్దుల్ కలాం సమావేశం మందిరంలో ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండర్స్‌కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. శిక్షణ తరగతులలో కమిషనర్ పాల్గొని శిక్షణకు హాజరైన వీధి వ్యాపారులతో మాట్లాడారు. నిరుపేద మహిళలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్దేశించిన ఈ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. శిక్షణలో భాగంగా చెన్నై మహానగరంలో ఒకరోజు ఫీల్డ్ వెరిఫికేషన్‌కి తీసుకెళ్లి స్ట్రీట్ వెండింగ్ విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యాలయంలో మూడు రోజులపాటు జరగనున్న శిక్షణ తరగతులను ట్రైనర్లు రాజ్యలక్ష్మి, మధులు నిర్వహించనున్నారు.

# సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్, గుల్లపల్లి, సబ్బవరం, విశాఖపట్నం జిల్లా లో జరిగిన అంతర్ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్ 2025 లో బాలబాలికలు విజయం సాధించారు. ఈ పోటీలలో కాటా మరియు కుముటీలో పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. 1. కే. స్నేహ – రజిత మరియు కాంస్య పతకాలు, 2. పి. హేమంత్ – రెండు బంగారు పతకాలు, 3. ఎల్.జస్వంత్ – బంగారు మరియు రజిత పతకాలు, 4. కే. శివ గణేష్ – బంగారు మరియు రజిత పతకాలు, 5. పి. వెంకట రమణ హ బంగారు మరియు కాంస్య పతకాలు, 6. కె. మోహన్ చంద్ర – బంగారు మరియు రజిత పతకాలు, 7. కె. ప్రేమేష్ – బంగారు మరియు రజిత పతకాలు, 8. ఎన్. జనని – బంగారు మరియు రజిత పతకాలు, 9. వి. ఇంద్ర – రజిత మరియు కాంస్య పతకాలు, 10. ఎం. సాత్విక్ హ రజిత మరియు కాంస్య పతకాలు, 11. బి. లెవాన్ – రజిత మరియు కాంస్య పతకాలు, 12. జీ. వివేక్ వర్మ – బంగారు మరియు కాంస్య పతకాలు. ఇందులో బంగారు పతకాలు పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్‌కు ఎంపిక అయ్యారు.

ఈ సందర్భంగా సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఈ కరాటే లో ఇంకా రాణించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, కోచ్ కె.సంతోష్ కుమార్ మరియు అసిస్టెంట్ కోచ్ సుధీర్ భార్గవ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** నాలుగు దశబ్దాల తెలుగుదేశం పార్టీ ప్రయాణంలో కార్యకర్తలే అండగా ఉన్నారని వారి ఋణం తీర్చుకోలేనిదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు గొల్లపాలెంలో నివాసం ఉంటున్న నెక్కెళ్ళ వెంకటరావు 48వ జన్మదినం వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా వెంకటరావుకి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఎటువంటి ప్రతిఫలం కూడా ఆశించకుండా కార్యకర్తలు పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. నెక్కెళ్ళ వెంకటరావు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, సొంత పనులు సైతం పక్కనపెట్టి పార్టీకి విధేయుడిగా పనిచేశారని అన్నారు. ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన సేవలు అందించాలని అన్నారు. ఇలాంటి ఆనందకరమైన జన్మదినాలు కుటుంబసమేతంగా అనేకం జరుపుకోవాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, గిడుతూరి శ్రీనివాసరావు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, సంకురుభుక్త జోగారావు, కుప్పిల గురుమూర్తి, జలగడుగుల మురళి, పైడిపల్లి నర్సింగరావు, రాజగిరి రమణ, కర్రి శివ, శీరపు మహేష్, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, శంకర్ రెడ్డి, చింతకాయల అశోక్, సత్తరవు చిన్న, నెక్కెళ్ళ వెంకటరావు, చేపల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణి భవానిని అభినందించిన జెసి సేతు మాధవన్

## - క్రీడాప్రాధికార సంస్థ తరపున ప్రోత్సాహకం అందజేత



**విజయనగరం, (రాజధాని వార్తలు):** కజకిస్టాన్‌లో జరిగిన జూనియర్ ఆసియన్ ఛాంపియన్‌షిప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వరుసగా 3 బంగారు పతకాలను సాధించిన జిల్లాలోని కొండకరకాం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవానీని జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్ అభినందించారు. తమ ఛాంబర్‌లో మంగళవారం ఆమెను దుశ్శాలువతో సత్కరించారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ తరపున రూ. 25 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. వచ్చే ఒలింపిక్ పోటీల్లో పతకాన్ని సాధించి, దేశానికి, జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, కోచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మనుబోలులో సూపరిపాలన తొలి అడుగు



**మనుబోలు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో మనుబోలు టిడిపి మండల అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య ఆదేశాల మేరకు మనుబోలు మండల కేంద్రంలోని తూర్పు గిరిజన కాలనీ, పిడూరు రోడ్డు, ఏకలవ్య కాలనీ బూత్ నెంబర్ 273 లో సుపరిపాలన తొలి అడుగు ఆరవ రోజు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంగర విజయ భాస్కర్ రెడ్డి, శివుడు రాజా గౌడ్, సాని వెంకట రమణయ్య, చే రెడ్డి పద్మాభరెడ్డి, మోపూరు ధనుంజయ రెడ్డి బండి కట్టు రవీంద్ర, పెనుబాక మహేష్, ఎస్కే జాకీర్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పుట్టా మస్తాన్, మణి, అడపాల పునోద్, పాడి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# డక్కిలి మండలంలో మండల కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది

**డక్కిలి, (రాజధాని వార్తలు):** వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ గౌరవనీయులు. డాక్టర్ ఎస్ఎస్ఆర్ నాయుడు. సలహా మేరకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అధ్యక్షత భాస్కర్ నాయుడు. మరియు బాలకృష్ణ నాయుడు మరియు వెంకటగిరి కోకన్వీనర్ ఏగేశ్వరరావు మరియు గురు ప్రసాద్ మరియు డక్కిలి మండలం కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. సమావేశం ఉద్దేశం మండల కమిటీ ఏర్పాటు గురించి మరియు మండలంలో బాధ్యత లేని వారికి బాధ్యతలు ఇచ్చి రాష్ట్ర కార్యాలయానికి పంపించటం జరిగినది. ఈ సమావేశం మండలంలో వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, ఏర్పాటు చేయడం జరిగినది.



# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోండి

## - వేమిరెడ్డిని కలిసిన నెల్లూరు సిటీ జర్నలిస్టులు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సిటీకి చెందిన పలువురు జర్నలిస్టులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వేమిరెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వేమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో అర్హులైన వారికి త్వరతగతిన స్థలాలు మంజూరు చేసేలా చూడాలని జర్నలిస్టులు విజయ భాస్కర్ రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన నెల్లూరు నగర పరిధిలో స్థలాల కోసం మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేటి సూర్య రిపోర్టర్ మల్లి, బిగ్ టీవీ కెమెరామెన్ సురేంద్ర, మనోజ్, ఎన్టీవీ నారాయణ, పి టి ఐ డేవిడ్, ఏబీఎన్ కెమెరామెన్ సురేంద్ర, ఏపీ వన్ టీవీ వినయ్, ఏ సి ఐ నారాయణ, ఎస్ ఆర్ న్యూస్ ఈశ్వర్, ఐ న్యూస్ ముజఫర్ హుస్సేన్, మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించడమే పీ4 లక్ష్యం

## - మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్, తాసిల్దార్ సోమ్లా నాయక్

**సంగం, (రాజధాని వార్తలు):** దాతల సహకారంతో పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే పి 4 లక్ష్యం అని మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పి 4 పథకం అమలుపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం తాసిల్దార్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారం రోజుల పాటు పి 4 అమలు పై గ్రామ సభలు నిర్వహిస్తాం అని తెలిపారు.దాతల సహకారంతో పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే పి 4 లక్ష్యం అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# వెలగపాడు పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, (రాజధాని వార్తలు):** అభివృద్ధి సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం కలిగిరి మండలం వెలగపాడు గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల నాయకత్వంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిల సారథ్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వం గత ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. అక్క చెల్లెమ్మ లు ఆడప డుచులు, వృద్ధులు వికలాంగులు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, తెలుగుదేశం ప్రభుత్వంలో వృద్ధులకు, వితంతువులకు 4000 పింఛన్ అందుతుందని, అదేవిధంగా వికలాంగులకు 6000, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు 15000 రూపాయలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా ఇంట పెద్దన్నయ్యగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ బాబు తల్లికి వందనం ద్వారా మా బిడ్డలకు 13000 వేల రూపాయలు అందజేసి మాకు తోబుట్టువుగా మా బిడ్డలకు మామయ్యగా నిలిచారన్నారు.ముఖ్యంగా గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా సచివాలయానికి ఇచ్చిన స్థలానికి బదులుగా మరొక చోట స్థలం ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. గ్రామంలో డిగ్రీ చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వారిని గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పేర్లను నమోదు చేసుకున్నారు. ముస్లిం సోదరీ సోదరీమణులతో హిందీలో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రభుత్వ యంత్రాంగం, నాయకులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పూసాల వెంగపనాయుడు బొల్లినేని వెంకట రామారావు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, గొల్లపూడి ప్రసాద్, గన్నమనేని శ్రీనివాసులు, కట్ట వెంకటేశ్వర్లు, మార్కండేయులు, యూనిట్ ఇన్చార్జి ప్రభాకర్ నాయుడు తదితరులు ఉన్నారు.

# మహిళలను కించపరిచే సంస్కృతిని సమాధి చేయాలి : సత్యం రెడ్డి





**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండల కేంద్రం లోని విడవలూరు గ్రామంలో తెదేపా నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందల సంఖ్యలో మహిళలు పాల్గొని, ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఒక మహిళపై చేయకూడని వ్యాఖ్యలు చేయడం తగదని భారీ ర్యాలీలో నినాదాలతో విడవలూరు సినిమా హాల్ సెంటర్ నుండి, సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్యం రెడ్డి మాట్లాడుతూ, ఒక స్త్రీ పైన అబాండాలు వేయటం సరికాదని, ఒక అధికార ప్రతినిధి పైన ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమాజానికే సిగ్గుచేటని అందుకే కోవూరు నియోజకవర్గంలోని, ప్రతి మండలంలోని, ప్రతి గ్రామంలోని ప్రజలు ప్రసన్న పైన ధ్వజమెత్తుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఇది సిగ్గుచేటు అని, ఇకనైనా వైకాపా నాయకులు స్త్రీల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా నడుచుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు హరి రెడ్డి, వంశి రెడ్డి, శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్అచ్యుత్ రెడ్డి, దళిత నాయకురాలు పల్లం శేషమ్మ, పార్లపల్లి మాజీ సర్పంచ్ ఏసోబు, తెదేపా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అద్దె సవరణలను వీలైనంత త్వరగా పూర్తి చేయండి

## - షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ విజయవాడలోని వక్ఫ్ బోర్డ్ కార్యాల యంలో రెంట్ రివ్యూ కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు పలు సాంకేతిక లోపాలను, క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ అబ్దుల్ అజీజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అద్దె సవరణలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పలువురు సందర్శకుల వద్ద నుండి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# ట్యాక్స్ రివిజన్ సర్వేను పూర్తి చేసి సమగ్రంగా ముగించండి : కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న టాక్స్ రివిజన్ సర్వేను అన్ని డివిజన్లలో పూర్తిస్థాయిలో ముగించి సమగ్ర నివేదికను అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వేను పెండింగ్ లేకుండా పూర్తిస్థాయిలో ముగించాలని సూచించారు. అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నుల సవరణల సర్వేను పూర్తి చేయాలని, రెవెన్యూ వసూళ్లను గత ఆర్థిక సంవత్సరం కన్నా అదనంగా 20 శాతం పెంచాలని సూచించారు. ఖాళీ స్థలం పన్నులను వంద శాతం వసూలు చేయాలని, పన్నులు చెల్లించని అన్ని ఖాళీ స్థలాలలో యజమానులకు సూచనలు జారీ చేస్తూ నోటీసు బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. దీర్ఘకాల



పన్నుల బకాయిలు ఉన్న డబల్ ఎంట్రీ, నాట్ ట్రేసబుల్ అసెస్మెంట్ నెంబర్లను అధికారికంగా ప్రకటిస్తూ అఫిడవిట్ దాఖలాగా డిక్లరేషన్ ఇస్తూ సంబంధిత అడ్మిన్ కార్యదర్శి, ఆర్.ఐ, ఆర్.ఓలు నిర్ధారించాలని తెలిపారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన పెండింగ్లో ఉన్న సర్వే రివిజన్ లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా త్వరితగతిన పూర్తి చేయించాలని కమిషనర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఇండ్లపై దాడి చరిత్రలో ఇదే మొదటిసారి

## - మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులో ఇంత దారుణం జరగటం జిల్లా చరిత్రలో ఇదే ప్రథమంగా ఇళ్లపై పడి దాడి చేసి ఆస్తులను ధ్వంసం చేయటం దారుణమని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి దుయ్యబట్టారు. నెల్లూరులోని ఆయన నివాసములో మంగళవారం జరిగిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. ఇంత దారుణము జరిగినప్పటికీ రాష్ట్ర మంత్రులు రామనారాయణ రెడ్డి..పొంగూరు నారాయణ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రసన్నకుమార్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని అన్నారు. వాళ్ళులాగా ఇంటిపై దాడులు చేసి వస్తువులను ధ్వంసం చెయ్యడం తమ సంస్కృతి కాదని ప్రసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫారంలోని రాగి ఇతర వస్తువులు ఎత్తుకెళ్లిన దొంగలు

## - పోలీసులకు సవాల్‌గా మారిన దొంగలు

**మర్రిపాడు, (రాజధాని వార్తలు):** మర్రిపాడు మండలం తిక్కవరం గ్రామ పొలాల్లో వున్న వ్యవసాయ 3 ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ లోని లోపలి కాపర్ వైర్ మరియు ఇతర వస్తువులు దొంగిలించిన దొంగలు. మర్రిపాడు నుండి తిక్కవరం గ్రామానికి వెళ్లే మెయిన్ రూట్ ప్రక్కన పోలీస్ క్వార్టర్‌కి కూతవేటు దూరంలో వున్న గంగినేని. తిరుపతి మరియు ఇతర రైతులకి చెందిన వ్యవసాయ కరెంటు ట్రాన్స్ ఫార్మర్‌ని కిందకి దించి, పగులగొట్టి, దానిలోపల వున్న, ఆయిల్, కాపర్ వైర్ మరియు ఇతర విలువైన వస్తువులు రాత్రి దొంగిలించిన దొంగలు. పై రైతు ఉదయాన్నే తోట పనుల నిమిత్తం పొలంలోకి వెళ్లేసరికి ట్రాన్స్ ఫారం కింద ఎందుకు వుంది అని చూడగా,రాత్రి దొంగలు అలా చేసారని తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. మెయిన్ లైన్‌కి అటాచ్‌గా వున్న ట్రాన్స్ ఫార్మర్‌ని ఎలా దించారు, అని షాక్ ఐన రైతు. కనీసం 10 మంది జనాభా మరియు ట్రాక్టర్ మరియు ట్రాన్స్ ఫార్మర్‌ని దించే కరెంటు పరికరాలు ఉంటే గాని పై ట్రాన్స్ ఫార్మర్‌ని దించలేరు. ఇలా దొంగతనం జరగటంతో ప్రస్తుతం కరెంటు లేక పంటలు ఎండి పోతాయేమో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో కష్టపడి, భారీగా ఖర్చు పెట్టి పై రైతులు, పై ట్రాన్స్ ఫార్మర్ ని ఒక సంవత్సరం క్రితం ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల 15 రోజుల క్రితం ఈ రోడ్డు ప్రక్కనే,ప్రస్తుతం దొంగతనం జరిగిన చేనుకి దగ్గరగా వున్న మిరప తోటలో పట్టపగలు ఒక స్త్రీ,తోటలో పని చేసుకోంటుంటే, ఈమె వున్నప్పుడే, ఈమె కేకలు పెట్టిన లెక్క చెయ్యకుండా ఫాస్ట్, ఫాస్టుగా వచ్చి,బైకులలో సోలార్ బాక్స్,ప్లేట్ తీసుకెళ్లారు. అంతకముందు ఈ సంవత్సరం జనవరి నుండి, తిక్కవరం, పల్లవోలు



గ్రామాలలో సుమారు 15 నుండి 20 సోలార్ బాక్స్‌లు, ప్లేట్స్ తీసుకెళ్లారు. పోలీస్‌లకి పిర్యాదు చేసిన స్పందనలేదు. దొంగలను గుర్తించి పట్టుకోలేక పోయారు.ఇలా పోలీస్ నిర్లక్ష్యం వలన, ఇలా పెద్ద, పెద్ద ట్రాన్స్ ఫార్మర్‌లు తీసుకెళ్ళే పరిస్థితి వచ్చింది అని బాధితులు, రైతులు, ప్రజలు వాపోతున్నారు.

# డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసిన నారా చంద్రబాబు నాయుడుదే

**- మహిళలకు ఆగస్టు 15 నుండి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం - అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - అనకాపల్లి మండలం, మారేడుపూడి గ్రామంలో సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం - దేశంలోనే అత్యధికంగా 4 వేల రూపాయిలను సామాజిక భద్రత పింఛన్లుగా ఇస్తున్న ఘనత కూటమి ప్రభ్యత్వందే - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన - రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ**






**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం, మారేడు పూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

ఈ సందర్భంగా వారికీ ప్రజలు కొన్ని సమస్యలను చెప్పగా అక్కడే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కరిస్థామని అన్నారు. మాజీ మంత్రివర్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహ కారంతో అనకాపల్లి నియోజకవర్గంలోని గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు, బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ మనోజ, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు, (రాజధాని వార్తలు):** తిరువూరు మున్సిపాలిటీలోని 1, 10వ సచివాలయాల్లో ఆకస్మికంగా మున్సిపల్ కమిషనర్ మనోజ తో కలిసి తనిఖీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అటెండెన్స్ వేసిన అనంతరం వెళ్లిపోయిన 6గురు సచివాలయ ఉద్యోగులు. విధుల్లో బాధ్యత రహితంగా ఉన్న సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇస్తామన్న కమిషనర్ మనోజా. తిరువూరు నియోజకవర్గంలో ఉద్యోగులు ఎవరు కూడా విధుల్లో అలసత్వం చేయవద్దన్న ఎమ్మెల్యే. ప్రజలు వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం ఇక్కడికి వస్తారు ఆ సమయంలో ఉద్యోగులు లేకపోతే ఎలా మనమంతా పనిచేసేది ప్రజల కోసమె అని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం




**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** స్థానిక పెరుగు బజార్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు రోడ్డు ఎక్స్టెంక్షన్ నిర్మాణం కోసం ఈ కూటమి ప్రభుత్వం కానీ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కానీ చిత్తశుద్ధితో ఉన్నారు అని కూటమి నాయకులు అన్నారు. నిన్న వైసీపీ నేతలు ఆ ప్రాంతంలో పర్యటించి రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం అని, బాధితులకు టీడీఆర్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు అని కూటమి నేతలు అన్నారు. తెలుగుదేశం హయాంలో ప్రపోజల్ నడిచిన ఈ రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని గత 5 ఏళ్లలో పూర్తి చేయకపోగా నిర్మాణా నికి అడ్డు తెలుపుతున్నది మీరు కదా అని, మీ వ్యక్తులతో చేయించిన పిర్యాదులు కారణంగానే ఏర్పటైనా విచారణ నేపథ్యంలో ఆలస్యం అవుతుంది అన్న విషయం మీకు తెలీదా అన్నారు, రేపు అంటే రేపే నిర్మాణానికి పునుకుంటాం అని మళ్ళీ నీచ రాజకీయాలతో అడ్డు రాకుండా ఉండాలి అని 84వ వార్డు కార్పొ టర్ నీలబాబు అన్నారు. ఈ అంశం మీద శాసనసభ్యులు రామ కృష్ణ ఎంతో కృషి చేస్తున్నారు అని అన్నారు ఆయన చొరవతోనే మిగిలిన టీడీఆర్‌లు వచ్చాయి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జోగినాయుడు మాట్లాడుతూ గతంలో టీపీవో జనా ర్ధన్ని అడ్డుపెట్టుకొని రోడ్డును వంకరలు తిప్పి ఎంత మంది వ్యాపారులు దగ్గర డబ్బులు వసూలు చేసారో విచారణ చేద్దాం ఆ సవాలుని మీరు స్వీకరించగలరా అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు, జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి మాట్లాడుతూ వైసీపీ ఇంచార్జి భారత్ కుమార్ అవగాహనా లేకుండా పర్యటన చేయడం తగదు అని అన్నారు. నిన్న మీ పక్కన ఉండి మీకు బ్రీఫింగ్ ఇస్తున్న వ్యక్తులే గతంలో ఈ వ్యాపారస్తులు అందరిని తీసుకుని అమర్ దగ్గర కూర్చోపెట్టి కమిషన్లు వసూలు చేసింది నిజం కదా అని అన్నారు. ముఖ్యంగా సూపర్ కార్పొరేటర్ మందపాటి జానకిరామరాజు ఈ వ్యవహారం లో శకుని పాత్ర పోషిస్తున్నారు అని, ఇటు వ్యాపారస్తులని అటు అధికారులని తప్పుతోవ పట్టించి మరలా రోడ్డు వేయలేదు అని వగలి ఏడుపులు ఏడుస్తున్నారు అని అన్నారు. చెప్పినట్లుగా రోడ్డు వేస్తాం అని ఆ రోజు ఆపడానికి వచ్చి ప్రజల ముందు అబాసు పాలు కావొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు మళ్ల వెంకట్రావు, యల్లంకి సత్తిబాబు, సాయిరాజు, కాండ్రేగుల సతీష్, మునగపాక పార్వతీషం, కోట్ని కొండలరావు, కోట్ని రాంబాబు, జైన్ బ్రదర్స్, అశోక్, క్లాత్ మార్చేంట్స్ కూటమి నేతలు పీలా నాగశ్రీనూ, ఆళ్ల రామచంద్రరావు, మంగా ఈశ్వర్, అప్పు కొండ గణేష్, విల్లూరి హరి, తలారి లక్ష్మి ప్రసాద్, చెబోలు దుర్గాప్రసాద్, మజ్జి శ్రీను, బర్నికానా రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**- ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బి.రామారావు - రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక**




**శ్రీకాకుళం, రాజధాని వార్తలు):** స్థానిక చిన్నమండల రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం ఒకటవ పట్టణ సబ్–ఇనస్పెక్టర్ బి.రామారావు విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించి మాట్లాడుతూ విద్యార్థిదశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, నాయకత్వ ప్రాముఖ్యతను, లక్షణాలను, విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ యం.యెస్.మణి విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకితభావం, శ్రేష్టత, నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇంఛార్జ్ యెన్.వెంకటేష్ కార్యక్రమములో పాల్గొని నూతనంగా నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలో క్రమశిక్షణను, నైతిక విలువలను, బాధ్యతను పెంపొందింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోషి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుతో 85వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై భేటీ అయిన 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు




**విశాఖ, (రాజధాని వార్తలు):** పెందుర్తి జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు కార్యాలయం వద్ద 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, వార్డు సీనియర్ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో కప్పి అభినందించారు. అనంతరం ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు అయినా రోడ్లు, డ్రైనేజెస్, వీధి దీపాలు, రోడ్డు విస్తరణ పనులు, వాకింగ్ ట్రాక్లు, పార్కులు ఆధునీకరణ, జిమ్స్. సూదికొండ వాలు ప్రాంతం నివాసకులకు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మేయరుతో చర్చించడం జరిగింది. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కూర్మన్నపాలెం నుండి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్‌ని పొడిగించాలని, కొప్పాక వద్ద గ్రామములో నుండి మురికి నీరు మూలవిసర్జనలు ఏలేరు కాలువలో కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని, అగనంపూడి సిగ్నల్ నుండి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరడమైనది. పీలా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి వార్డ్లో వర్క్స్ ఈనెల 19వ తేదీన స్టాండింగ్ కమిటీలో పెట్టి కార్యాచరణ చేపడతామని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్నును తొలగించడం జరిగిందని, సకాలంలో ఇంటి పన్ను, నీటి పన్ను, వి ఎల్ టి టాక్స్ కట్టి నగర అభివృద్ధికి కృషి చేసే విధంగా వార్డు ప్రజలకి తెలియజేయాలని అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో విశాఖ నగరాన్ని మొదట స్థానం వచ్చే విధంగా నగర ప్రజలు సహకరించాలని కోరారు. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కార్యదర్శి గంతకోరు అప్పారావు, 85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ వార్డు సీనియర్ టిడిపి నాయకులు కొర్రయ్య జగదీష్, వడ్డాది శ్రీనివాస రావు, మూర్తి పాల్గొన్నారు.

# కౌలు రైతులకు, పరిశ్రమలకు, ఎస్ హెచ్ జి గ్రూప్‌లకు త్వరతగతిన రుణాలు మంజూరు చెయ్యాలి

**- యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** కౌలు రైతులకు, పరిశ్రమలకు, మరియు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధి రంగాలకు మరియు స్వయం సహాయక బృందలకు త్వరతగతిన రుణాలు మంజూరు చేసి లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని, యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డి.సి.సి.) మరియు బ్యాంకు రుణాలపై జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి) 4వ త్రైమాసిక జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని తెలిపారు. బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధి రంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు మంజూరు చెయ్యాలని జిల్లా కలెక్టరు బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఈ రంగంలో వచ్చే సంవత్సరానికి 17 శాతం వృద్ధి రావాలని అందుకు అనుగుణంగా యూనిట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిరర్థక ఖాతాలలో గల డబ్బులను సంబంధికులను గుర్తించి అందజేయాలని తెలిపారు. సదరు ఖాతాదారులను గుర్తించుటకు డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను మరియు స్వయం సహాయక బృందలను ప్రోత్సహించాల న్నారు. కౌలు రైతులకు కూడా వ్యవసాయ రుణాలు అందించాలని, ఇ క్రాప్ ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జితేంద్ర కుమార్, ఆర్.బి.ఐ ఎల్.డి.ఒ. రాజేష్ కుమార్ కుంద్, నాబార్డ్ డీడీఎం సమంత్ కుమార్, డైరెక్టర్ ఎస్బిఐ బి.విజయకుమార్, డిఆర్డిఎ, మెప్మా పథక సంచాలకులు కె.శచీదేవి, సరోజినీ, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా పశుసంవర్ధకశాఖా అధికారి డా.బి.రామమోహన రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.ఎ. రహీమ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్, జిల్లా మత్సశాఖ అధికారి విజయ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan